విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల ఆదివారం 25 ఆగస్టు 2024 పేజీలు : 4 వేల : 2.00

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 30న వన మహోత్సవ కార్యక్రమం




**మన వార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 30న వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. పండుగ వాతావరణంలో జరిగే ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ సంస్థలు అధికారులు పాల్గోనాలని పవన్ కళ్యాణ్ కోరారు.అలాగే కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా..రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించవచ్చని.. 11 నగర వనాల అభివృద్ధికి కేంద్రం నిధులు ఇచ్చిందని.. తొలివిడతలో రూ.15.4 కోట్లు వచ్చాయని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. కాగా డిప్యూటీ సీఎం ఆదేశాలతో అధికారులు ఈ నెల 30న జరిగే వన మహోత్సవ కార్యక్రమాలకు తగిన ఏర్పాట్లను చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది.

## కలెక్టర్లకు సీఎస్ శాంతి కుమారి కీలక ఆదేశాలు



**మన వార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి కలెక్టర్ లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇకపై కలెక్టర్ లు తమ పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లను తనిఖీ చేయాలని ఆదేశించారు.నెలకు ఒక సారి రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో నిద్ర చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కలెక్టర్ లు రాత్రి హాస్టల్స్ లో బస చేసి పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు. అదే విధంగా స్కూళ్లు, హాస్టల్స్ తనిఖీల్లో తీసుకున్న చర్యలను డైరీలో రాయాలని చెప్పారు. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలోని అనేక పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలుషిత ఆహారం, విష జ్వరాలు, సౌకర్యాల లేమి తదితర సమస్యలపై విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలతో పాటు ప్రతిపక్షాలు నిరసనలు వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ కీలక ఉత్తర్వులు జారీ చేశారు.

## గంజాయి నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్‌లు..




**మన వార్త** కరీంనగర్ జిల్లా లో అందరి సహకారంతో డ్రగ్స్, గంజాయి రహిత కరీంనగర్ కోసం కృషి చేద్దామని కలెక్టర్ పమేలాసత్పతి పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. గంజాయి నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. పిల్లలు డ్రగ్స్‌కు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత పేరెంట్స్‌పై ఉందన్నారు. అనంతరం వైద్యాధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండేందుకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించాలన్నారు. ఆయా సమావేశాల్లో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఎంహెచ్‌వో సుజాత, డీడబ్ల్యూవో ఎం.సరస్వతి పాల్గొన్నారు.

## రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్...




**మన వార్త** రైళ్లలో జనరల్ బోగీల పెంపుపై రైల్వే కేంద్ర సహాయ మంత్రి రన్విత్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రైళ్లలో దశల వారీగా జనరల్ బోగీలు పెంచుతామని..ప్రయాణికులకు ఇబ్బందులు తగ్గిస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్?లో జరుగుతున్న స్టేషన్ అభివృద్ధి పనులను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కలిసి రన్విత్ సింగ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 700 కోట్లతో సికింద్రబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, 2026 కల్లా పనులు మొత్తం పూర్తి కావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు 27 శాతం పనులు పూర్తి అయ్యాయన్నారు.చర్లపల్లి స్టేషన్ పనులు శరవేగంగా కంప్లీట్ అయ్యాయని.. త్వరలోనే ఆ స్టేషన్?ను ప్రారంభిస్తామని తెలిపారు. సికింద్రాబాద్ స్టేషన్లో సోలార్ ప్యానల్ ఏర్పాటు చేస్తున్నామని, నీటి సదుపాయం పెంచేందుకు పెద్ద ఎత్తున వాటర్ ట్యాంకులు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కొత్త ప్లాట్ ఫామ్స్, లిఫ్టులు, వైయిటింగ్ హాల్స్, పార్కింగ్ స్థలాలు అభివృద్ధి కూడా జరుగుతోందన్నారు. ప్రధాని మోడీ అమృత్ భారత్ స్టేషన్?లో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న 119 రైల్వే స్టేషన్లను రూ.5000 కోట్లతో అభివృద్ధి చేయాలని సూచించారని.. ఇందులో భాగంగానే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

## నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌పై హైడ్రా యాక్షన్...



**మన వార్త** సినీనటుడు నాగార్జునకు బిగ్ షాక్ తగిలింది. మాదాపూర్ లోని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ ను సెంటర్ ను హైడ్రా కూల్చివేస్తోంది.భారీ బందోబస్త్ మధ్య కూల్చివేత పనులు జరిపిస్తున్నారు అధికారులు.తుమ్మిడి కుంట చెరువు కబ్జాచేసి ఎన్ కన్వెన్షన్ సెంటర్ నిర్మించినట్లు నాగార్జునపై ఎప్పట్నుంచో ఆరోపణలు ఉన్నాయి.మూడున్నర ఎకరాలు కబ్జా చేసి కన్వెన్షన్ హాల్ కట్టారని నాగార్జున పై హైడ్రాకు పలువురు ఫిర్యాదు చేశారు. చెరువు ఎఫ్టీఎల్ కన్వెన్షన్ నిర్మించారని గతంలోనే ఆరోపణలు ఉన్నాయి.అయితే మీడియాను మాత్రం అక్కడికి అనుమతించడం లేదు. కూల్చివేతలు చిత్రీకరించడానికి మీడియాకు పర్మిషన్ లేదని బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన వైద్యులు



**మన వార్త** కర్ణాటకలోని శివమొగ్గలో వైద్యులు తాజాగా అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. మిల్లులో పని చేసే ఓ కార్మికుడు (35) చేయి రంపంలోకి వెళ్లిపోయింది. బాధితుడి చేయి రెండు ముక్కలు అయింది.వెంటనే బాధితుడిని, తెగిన ఆయన చేతిని తోటి కార్మికులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు 7 గంటల పాటు ఆపరేషన్ చేశారు. తెగిపోయిన చేయిని బాధితుడి చేతికి అతికించారు. త్వరలోనే అతడి చేయి ఇంతకు ముందులా పని చేస్తుందని వైద్యులు పేర్కొన్నారు.

## నిరుద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ గుడ్ న్యూస్



**మన వార్త** తెలంగాణలోని నిరుద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ గుడ్ న్యూస్ చెప్పారు. శనివారం ఆర్టీసీ కళాభవన్‌లో సంస్థ ఉత్తమ ఉద్యోగులకు ప్రగతి పురస్కారాలు ప్రధానోత్సవం జరిగింది.ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి ప్రభాకర్, సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. టీజీఎస్ ఆర్టీసీలో 3,035 ఉద్యోగ నియామకాలు చేపడతామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. నూతన ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తామని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో ముందస్తుగా దృష్టిలో పెట్టుకొని బస్సులు, రెండోసారి నియామకాలు చేపడుతున్నామన్నారు.259 వ రోజుకి 81 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, రూ. 2750 కోట్ల విలువైన ప్రయాణాన్ని అక్కాచెల్లెళ్లకు అందించామని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగి మరణిస్తే రూ. కోటి బీమా ఇచ్చేలా బ్యాంక్‌తో ఎంవోయూ చేశామని వెల్లడించారు. ఆర్టీసీలో బాండ్స్ రూ.80 కోట్ల పెమెంట్స్ జరిగాయని, రూ.200 కోట్లు చెల్లించాల్సి ఉందని స్పష్టం చేశారు. దానికి నిధులు తీసుకొచ్చి.. చెల్లించే బాధ్యత రేవంత్ సర్కార్‌దని హామీ ఇచ్చారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ఆహార భద్రతా కార్డుదారులకు జనవరి నుంచి సన్నబియ్యం



**మన వార్త** అంగన్‌వాడీలకు, హాస్టళ్లకు పంపిణీ చేస్తున్న సన్నబియ్యాన్ని జనవరి నుంచి చౌకధరల దుకాణాల ద్వారా ఆహార భద్రతా కార్డుదారులకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.దీంతో ప్రజాపంపిణీ బియ్యం అక్రమాలకు చెక్ పడనుంది. ఇప్పటి వరకు దొడ్డురకం బియ్యాన్ని సరఫరా చేస్తుండగా.. వీటిని నిరుపేదలు, లబ్ధిదారులు తినేందుకు ఇష్టపడటం లేదు. పిండి వంటలకు ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న దొడ్డు బియ్యాన్ని లబ్ధిదారులు కిలో రూ.10కి వ్యాపారులకు విక్రయిస్తుండగా.. వారు లారీల్లో లిక్కర్ కంపెనీల వారికి కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు తరలిస్తున్నారు. దొడ్డురకం బియ్యం అమ్ముకుని సన్నరకం బియ్యాన్ని కిలో రూ.40 నుంచి రూ.50 వరకు ఖర్చు చేసి కొనుగోలు చేసి లబ్ధిదారులు తింటున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాలకు ప్రస్తుతం ఇస్తున్న దొడ్డురకం బియ్యం స్థానంలో సన్నరకం బియ్యాన్ని సరఫరా చేసేందుకు గాను అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే సన్నబియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేస్తామని జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

## మూడు రోజులుగా వెలగని వీధిలైట్లు అందాకారంలో

# గొల్లగూడెం గ్రామస్తులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 24 (మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్ల సుజాతనగర్ మండలం గొల్లగూడెం గ్రామం సుజాతనగర్ కి కూతంత దూరంలో ఉన్న గొల్లగూడెం గ్రామాన్ని పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు 100 150 కుటుంబాలు ఉన్న గుర్తించని నాయకులు ఎలక్షన్ వచ్చిందంటే ఓటు వేయించుకున్నాక పట్టించుకోని నాయకులు గ్రామంలో మూడు రోజులుగా వీధిలైట్లు వెలగటం లేదు చెత్తాచెదారంతో వాగులో కలిసి కలుస్తమైతున్నది సీసీ రోడ్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు రాత్రి సమయంలో సుజాతనగర్ నుంచి గొల్లగూడెం రావాలంటే వీధిలైట్లు లేక బిక్కుబిక్కుమంటూ రావాల్సిన పరిస్థితి ఇదే పరిస్థితి దయచేసి అధికారులు నాయకులుగొల్లగూడెంఒకటి ఉందని అక్కడ గ్రామస్తులు ఉన్నారని గ్రామ ఓటర్లు ఉన్నారని గమనించవలసిందిగా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు లేనియెడల స్థానిక ఎలక్షన్లో తగినగుణపాఠం చెప్తామని గ్రామ ప్రజలు చెప్తున్నారు

## రైతు హక్కుల సాధన సమితి కమిటీ నియామకం



**జహీరాబాద్, ఆగష్టు 24 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** జహీరాబాద్ మండలం హెూతి కె లో జరిగిన రైతు హక్కుల సాధన సమితి సమావేశం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న సమితి జిల్లా అధ్యక్షులు చిట్టెంపల్లి బాలరాజ్ జహీరాబాద్ మండల కమిటీని నియమించారు. మండల అధ్యక్షునిగా పి జైపాల్, మండలం ఉపాధ్యక్షునిగా అబ్దుల్ రఫి పటేల్, కార్యదర్శిగా బొల్గారి శేఖర్, సభ్యులుగా సల్మాన్ పటేల్, బోయిని నరసింహులు, మాచిరెడ్డిపల్లి సంతోష్, మ్యాతరి బంటి, వడ్ల కృష్ణ, అబ్దుల్ హలీం, బరూర్ సంజీవ్, బొల్గారి శ్రీనివాస్, బోయిని గోపాల్, మ్యాథరి నాగప్ప లను నియమించారు. ఈ సందర్భంగా బాలరాజ్ మాట్లాడుతూ సభ్యులు రైతు సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని, అందుకు జిల్లా కమిటి సహకారంగా ఉంటుందని అన్నారు.

## వేములవాడ ఏరియా ఆసుపత్రిలో 24 గంటల్లో 17 ఆపరేషన్లు..




**వేములవాడ ఆగస్టు 24 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి లో గత 24 గంటల్లో రికార్డు స్థాయిలో 17 వివిధ రకాల ఆపరేషన్లు చేశారు..ఇందులో 6 డెలివరీలు, ఒక గర్భసంచి లో గడ్డ, 3 సాధారణ శస్త్ర చికిత్సలు, 2 కంటి ఆపరేషన్లు మరియు 5 ఆర్థో ఆపరేషన్లు చేశారు..ఇందులో సూపెరిండెంట్, సీనియర్ సర్జన్ డా. పెంచలయ్య, గైనకాలజిస్ట్ డా.సంధ్య, డా.రత్నమాల, ఆర్థో డా.అనిల్, మత్తు వైద్య నిపుణులు డా.రాజశ్రీ, డా.తిరుపతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు. వంద పడకల ఆసుపత్రిలో ప్రస్తుతం అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నట్టు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సహకారంతో మరిన్ని సేవలు ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, దీన్ని సామాన్య ప్రజలు వినియోగించుకోవాలని డి సి హెచ్ ఎస్, సూపరిండెంట్ డా. పెంచలయ్య ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం




**వేములవాడ ఆగస్టు 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ)**
వేములవాడ అర్బన్, ఆర్ అండ్ ఆర్ కాలనీ, చింతల్ ఠాణా గ్రామ పంచాయితీ కార్యాలయంలో అయుష్ శాఖ అధ్వర్యంలో ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా పేషెంట్లకు తగు పరీక్షలు నిర్వహించి, మోకాళ్ల మెడ నొప్పులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉంటామని చింతల్ టానా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చెరువును తలపిస్తున్న పాఠశాల పరిసరాలు



**–గర్భిణీలకు ఇబ్బందిగా మారిన అంగన్వాడి కేంద్రం**

**శంకరపట్నం,ఆగస్టు 24(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలంలోని పాఠశాలల పరిస్థితి అధ్వానంగా తయారైంది. భారీ వర్షం కురిస్తే పాఠశాల పరిసరాలు చెరువులా దర్శనమిస్తున్నాయి. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని మొలంగూర్ (నల్లవెంకయ్యపల్లి) ప్రాథమిక పాఠశాలలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది.వర్షం తగ్గినా నీరు అలాగే నిలిచి ఉండడంతో విద్యార్థులు తరగతి గదిలోనికి వెళ్లాలన్నా బయటకు రావాలన్నా ఇబ్బందులు పడుతున్నారు.ఇదే ప్రాంగణంలో అంగన్వాడి కేంద్రం ఉండడంతో అంగన్వాడి కేంద్రానికి వెళ్లే చిన్నారులు, గర్భిణీలు,బాలింతలు పౌష్టికాహారం తినడానికి వెళ్లాలంటేనే నరకం కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గర్భిణీలు, బాలింతలు,పిల్లలు కాలుజారి పడితే బాధ్యులు ఎవరూ? అంటూ మండిపడుతున్నారు. నిత్యం పాఠశాల విద్యార్థులు నీటిలో నుండి వెళుతున్నారు.15 రోజుల క్రితం స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు. ప్రభుత్వ కార్యాలయాల ప్రదేశాలను శుభ్రపరచవలసి ఉన్నా అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల గ్రామస్తులు వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు స్పందించి మండలంలోని వివిధ గ్రామాలలో పాఠశాలల పరిసరాలలో నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రాజన్న సేవలో తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ కిషోర్ గౌడ్..



**వేములవాడ ఆగస్టు 24 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని శనివారం తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ కె. కిషోర్ గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకొన్నారు. వారికి నాగిరెడ్డి మండపం లో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి శేష వస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందించారు. వీరివెంట పర్యవేక్షకులు తిరుపతి రావు, ప్రోటోకాల్ పర్యవేక్షకులు అశోక్, వంశీ మోహన్ ఉన్నారు.

## ప్రభుత్వాలు మారిన కార్మికుల జీవితాలు మారలేదు ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 24( మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న పేషంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ కార్మికుల 5 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్ కు కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉన్నపుడు కార్మికులు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారునీ ఇప్పుడు కొత్తగా ప్రభుత్వం ఏర్పడిన కార్మికుల జీవితాలు మారలేదునీ విమర్శించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, రోగులను తమ సొంతవారీగా చూసుకుంటూ వారికి సేవలు అందిస్తున్న కార్మికులను గత ఐదు నెలలుగా పస్తులు ఉంచటం దారుణం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇదే కార్మికులకు మేము అధికారంలోకి వస్తే కనీస వేతనం 26,000 చేస్తామని, పెండింగ్ వేతనాలన్నీ విడుదల చేస్తామని చెప్పి హామీ ఇచ్చి ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతున్న ఇంతవరకు ఎక్కడ చేసిన గొంగళి అక్కడే చందంగా ఉన్నదని అన్నారు. 5 నెలలుగా కార్మికులకు వేతనాలు లేకపోతే ఏ విధంగా వారు బతకాలని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ, అధికారులు స్పందించి వెంటనే పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీసంశెట్టి పూర్ణచందర్రావు, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబా, ఏఐటీయూసీ జిల్లా నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, డి సుధాకర్, యూనియన్ నాయకులు శంకర్, కనకదుర్గ, రాము, పద్మ, నాగలక్ష్మి, కిరణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..



**వేములవాడ, ఆగస్టు 24 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
కృష్ణుడు, గోపిక, రాధల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులు ఉట్టికొట్టే కార్యక్రమాన్ని అత్యంత సంబరాల మధ్య జరుపుకున్న చిన్నారులు,శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు, గోపిక, రాధల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. రాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. పిల్లన గ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని చిన్నారి కృష్ణులు అత్యంత సంబరాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# వేములవాడ రాజన్న భక్తుల మనోభావాలను కాపాడండి



**వేములవాడ ఆగస్టు 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
దక్షిణ కాశిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ లో నిన్నటి రోజున స్వామివారికి నివేదించే ప్రసాదం తయారీలో జరిగిన అలసత్వం మరియు సిబ్బంది ఒక్క నిర్లక్ష్య ధోరణి పట్ల తీవ్రంగా వ్యతిరేకిస్తూ విచారం వ్యక్తం చేయడం జరిగింది. సదరు అధికారులపై నైవేద్య నివేదన అందజేసే అర్చకుల అలసత్వం పై కఠిన చర్యలు తీసుకొని భక్తుల మనోభావాలు కాపాడాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా ఆలయ పవిత్రతను ప్రతిష్టకు భంగం కలగకుండా, భక్తుల మనోభావాలను కాపాడే విధంగా అధికారులు నడుచుకోవాలని హెచ్చరిస్తూ సామాన్య భక్తుల మనోభావాలను గౌరవించాలని తెలియజేస్తు ఆలయ అదనపు కార్యనిర్వాహన అధికారుల అయినా బ్రహ్మంగారి శ్రీనివాస్ మరియు జి .శ్రావణ్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గడప కిషోర్ రావు ,నాగుల రాములు గౌడ్, గౌరిశెట్టి శ్రీనివాస్, సొంటి నవీన్, తోట అజయ్ తదితరులు పాల్గొన్నారు

## మా గ్రామాన్ని మూడు ముక్కలు చేయొద్దంటూ అధికారులకు వినతిపత్రం



**శంకరపట్నం,ఆగస్టు 24(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
చరిత్ర కలిగిన మా మొలంగూర్ గ్రామాన్ని మూడు ముక్కలుగా విభజించవద్దంటూ కాంగ్రెస్ నాయకులు శనివారం మండల అధికారులకు వినతిపత్రం అందజేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామాన్ని మూడు ముక్కలుగా విభజించవద్దని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేరెళ్ల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మండల సూపరిండెంట్ రాఘవేంద్ర రెడ్డి మరియు డిప్యూటీ తహసిల్దార్ బండి రమేష్ బాబులకు కార్యకర్తలతో కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ..మొలంగూర్ గ్రామపంచాయతీ ఏర్పడిన నుండి నేటి వరకు ఏ సర్పంచ్ లు గానీ వార్డు సభ్యులు గానీ మాకు ప్రత్యేక గ్రామపంచాయతీ కావాలని ఏనాడు తీర్మానం చేయలేదని తెలిపారు. దీనికి గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు మద్దతు తెలుపుతున్నారని. మా గ్రామాన్ని విభజించవద్దని,వెంటనే ఇట్టి ప్రక్రియను ఆపాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాజుల శ్రీనివాస్,చీకట్ల కుమారస్వామి గాజుల మహేష్,తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన రంగ కార్మికులను అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం




**బోయిన్పల్లి ఆగస్టు 24 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మండల రెవెన్యూ అధికారికి మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.జిల్లాలో పాఠశాలలలో పనిచేస్తున్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికుల గుడ్ల బిల్లులు, గత సంవత్సరం అక్టోబర్ మాసం నుంచి ఇప్పటివరకు మధ్యాహ్న భోజనం వంట కార్మికులకు చెల్లింపులు యధావిధిగా చెల్లింపులు చెల్లించడం లేదు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి నెలకు 2000 , రూపాయలు వేతనం ఏదైతే ఉందో గత నాలుగు నెలల నుంచి విడుదల చేయకుండా మధ్యాహ్న భోజన కార్మికులను ఈ ప్రభుత్వాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. అంతేకాకుండా మధ్యాహ్న భోజన కార్మికులకు పొట్ట కొట్టే విధంగా, హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు భోజనం అందించాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంది, ఆ ప్రయత్నాన్ని విరమించుకొని మధ్యాహ్న భోజన కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా, ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా వంట తయారీ ఆలోచన ఏదైతే ఉందో ఈ ప్రభుత్వం విరమించుకోవాలి. ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు మధ్యాహ్నం భోజన కార్మికులకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి మాట ఇచ్చి అధికారంలోకి వచ్చింది. తీరా అధికారంలోకి వచ్చినాక మధ్యాహ్న భోజన కార్మికులకు ఉపాధి దెబ్బతీసేఆలోచన ఏదైతే ఉందో అది చాలా దుర్మార్గ చర్యగా మధ్యాహ్న భోజన జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది.ఇప్పటికే వారు కొన్ని సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో వెట్టిచాకిరి చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న ఉపాధి కాస్త కోల్పోతేవాళ్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉంటుంది కాబట్టి ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన విరమించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, అలాగే ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పెండింగ్ లో ఉన్నటువంటి చెల్లింపులను వెంటనే విడుదల చేయాలని జిల్లా మధ్యాహ్న భోజన రంగం కమిటీ తరపున ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు మధ్యాహ్న భోజన రంగం కమిటీ కార్యదర్శి గురజాల శ్రీధర్, మరియు మధ్యాహ్న భోజన కార్మికులు, వెంకటేష్, నరసయ్య, యశోద రెడ్డి, హారిక, బొంగోని అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆర్యవైశ్య సంఘభవనా నిర్మాణ పనులు పరివేక్షించిన ఎస్ఆర్ఆర్



**వేములవాడ ఆగస్టు 24 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘ భవన నిర్మాణ పనులను శ్రీ రాజరాజేశ్వర ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు బుస్స శ్రీనివాస్ మరియు కటకం కిషన్ సంఘ భవన నిర్మాణ పనులను పర్యవేక్షించారు. శుక్రవారం రోజు స్టార్ట్ చేసిన పట్టణ సంఘ భవ స్లాబ్ శనివారం కూడా స్లాబ్ పోయడం చేయడం జరిగింది. ఇందులో భాగంగా బుస శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ భవన నిర్మాణ కోసం దాతల నుండి డబ్బులు స్వీకరించి భవన నిర్మాణం కోసం చేస్తున్న కృషిని చాలా అభినందనమని వెల్లడించారు. పనులు వేగవంతంగా కొనసాగుతున్నందుకు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. మరియు తన వంతు సహాయంగా రెండు లక్షలు రూపాయలు సంఘ భవనానికి ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేణి కింది అశోక్ మరియు భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ కంటాల వేణు తనుగుల కిషన్ తీగల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో వినయ్ రెడ్డికి సన్మానం



**గజ్వేల్ ఆగస్టు 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం యువ నాయకుడు మాదాడి వినయ్ రెడ్డి జన్మదినం సందర్భంగా అయ్యప్ప దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, అయ్యప్ప దేవాలయం కమిటీ సభ్యులతో కలిసి అయ్యప్ప దేవాలయం కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో వినయ్ రెడ్డికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సినిమా దర్శకుడు రోషిరెడ్డి, సిద్ది రామచంద్రం,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి సేవాసమితి అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, గంగిశెట్టి రాజు, అయ్యప్ప దేవాలయం కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

## నవ వధువుకు పుస్తే మట్టెలు అందజేసిన గోలి సంతోష్



**గజ్వేల్ ఆగస్టు 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ ఆధ్వర్యంలో నవ వధువు నవనీత వివాహానికి పుస్తే మట్టెలు,చీర,సారే,గాజులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 డి గవర్నర్ నగేష్ పంపాటి మాట్లాడుతూ గోలి సంతోష్ సేవలు అభినందనీయం అని నవ వధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేసే కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ సేవ నిరతి కలిగి ఉండాలని, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రాంతంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు

## కిడ్స్ కాన్వెంట్ స్కూల్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**వేములవాడ ఆగస్టు 24 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ కిడ్స్ కాన్వెంట్ స్కూల్ లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో భాగముగా చిన్నారులు శ్రీకృష్ణుని రాధ , గొల్ల భామ వేష ధారణలో అందర్నీ అక్కట్టుకున్నారు తమ యొక్క నృత్యలతో కోలాటం అటలతో అలరించారు చిన్నారి లతో ఉట్టి కార్యక్రమం కూడా నిర్వహించారు ఈ కార్యక్రమం లో కిడ్స్ కాన్వెంట్ కరస్పాండంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా, టీచర్స్ పాల్గొన్నారు

## గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలి...



**మంచిర్యాల్ ఆగస్టు 24 ( మన వార్త ప్రతినిధి )**
ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురుకులాల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ,పక్కా భవనాలు నిర్మించాలని కోరుతూ కాళేశ్వరం జోనల్ ఆఫీసర్ గారిని కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ మరియు రేగుంట క్రాంతి కుమారు మాట్లాడుతూ....కాళేశ్వరం పరిధిలోని చాలా గురుకులాలు అద్దె భవనాల్లో వసతులు లేకుండా నడుస్తున్నాయని, సదరు అద్దె భవనాల్లో విద్యార్థులకు సరిపడా స్నానాల గదులు లేక,మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు అందాల్సిన భోజనం మేనూ ప్రకారంగా పెట్టడం లేదని ఆహార పదార్థాల సప్లైదారులు నాసిరకం వస్తువులను సప్లై చేస్తున్నారని,వారిపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు

## ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**గంభీరావుపేట,ఆగస్టు 24(మన వార్త ప్రతినిధి)**
కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఈ రోజు ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్నారి విద్యార్థినీ విద్యార్థుల వేషాదారణ అందరినీ అలరించాయి.తదుపరి చిన్నారి గోపికమ్మ మరియు శ్రీ కృష్ణుల తోటి ఉట్టి కొట్టించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్,యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఆదర్శ లో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**జహీరాబాద్, ఆగష్టు 24 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** జహీరాబాద్ ఆదర్శ విద్యాలయ ఉన్నత పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరిపారు. శ్రీ కృష్ణుడు, గోపిక, రాధల వేషాధారణలో విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాధా కృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. పిల్లన గ్రోవితో చిన్నారుల ఆటా, పాటలు అందరినీ అలరించాయి. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చిన్నారి కృష్ణులు అత్యంత సంబరాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి పద్మావతి, శాస్త్రీయ నృత్యం ఉపాధ్యాయులు సంగమేశ్వర్, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో ఏసీబీ సోదాల్లో ఏం తేలింది...!



**వేములవాడ ఆగస్టు 24: ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
భక్తులకు కొంగు బంగారంగా నిలుస్తున్న వేములవాడ రాజన్న ఆలయంలో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. పేదల పాలిట ప్రత్యక్ష దైవంగా భావించే రాజన్న గుడిలో దేవాదాయ శాఖ అధికారులు వ్యవహరించిన తీరుపై ఏసీబీ విచారణలు బయటపడ్డాయి. రెండు రోజుల క్రితం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసిన సంగతి తెలిసిందే. కరీంనగర్ రేంజ్ డీఎస్పీ రమణ మూర్తి నేతృత్వంలో జరిగిన ఈ విచారణలో పలు తప్పిదాలను గుర్తించారు.స్టాక్ రిజిస్టర్ లో తేడాలు.రాజన్న ఆలయంలోని పలు రికార్డులను పరిశీలించిన ఏసీబీ అధికారులు స్టాక్ రిజిస్టర్లలో ఉన్న తప్పిదాలు గుర్తించారు. నెయ్యి, జీడిపప్పు, నూనెకు సంబంధించిన వివరాల్లో తేడాలు ఉన్నాయని గుర్తించారు. రాజన్నకు మొక్కులు చెల్లించేందుకు వచ్చే భక్తుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్న విషయాన్ని కూడా గమనించారు. తల నీలాలు సమర్పించే ఒక్కో భక్తుని నుండి రూ.50, రూ. 100 చొప్పున వసూలు చేస్తున్నారని ఇది నిబంధనలకు విరుద్ధమని తేల్చారు. కొత్త టెండర్ల విధానానికి దేవాదాయ శాఖ ఆమోదం లేకుండానే పాత టెండర్ల ద్వారానే వస్తువులు, సామాగ్రి కొనుగోలు చేస్తున్నారని ఏసీబీ అధికారులు గుర్తించారు.ఒక్క రోజులోనే ఏసీబీ అధికారులు వేములవాడ రాజన్న ఆలయంలో తనిఖీలు ఒక్క రోజు మాత్రమే చేపట్టారు. గంటల వ్యవధిలో సాగిన ఈ పరిశీలనలోనే ఇన్ని అవకతవకలు వెలుగులోకి వచ్చాయంటే ఆలయంలో ఎలాంటి పరిస్థితులు నెలకొన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఆలయానికి సంబంధించిన మిగతా విభాగాల్లోనూ ఏసీబీ అధికారులు తల దూర్చితే ఇంకా ఎన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయోనన్న చర్చ సాగుతోంది.

## ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




**వేములవాడ ఆగస్టు 24 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోని సాయి నగర్ ఉప్పగడ్డ వీధిలోగల కేరళ మోడల్ స్కూల్లో కృష్ణాష్టమి పురస్కరించుకొని శనివారం రోజున ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు పలువురు విద్యార్థులు శ్రీకృష్ణ గోపిక వేషధారణలతో చేసిన పలు నృత్యాలు పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి ప్రతి ప్రతి సంవత్సరం నిర్వహించే మాదిరిగానే పాఠశాల కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు సతీ మనోజ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా అందరికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందంతో పాటు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## డైయిరీ పార్లర్ ను సందర్శించిన డీ.ఆర్.డీ.ఓ అధికారులు..




**రాచర్ల గొల్లపల్లి ఆగస్టు 24 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
మహిళలు ఆర్థిక స్వలంబన సాధించాలి.స్వయం ఉపాధి కోసం మహిళలు ముందుకు రావాలని పిలుపు..రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్.ఆర్.కే మిల్క్ డైయిరీ పార్లర్ ను డీ.ఆర్.డీ.ఓ అధికారులు సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ శేషాద్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించడానికి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డైయిరీ పార్లర్ ను ప్రారంభించామన్నారు. సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల మహిళలు సొంతవ్యాపారం ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు.. దీనికోసం సెర్ప్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, డీపీఎం పద్మయ్య, ఏపిఎం మల్లేశం, సిసి మంగ్యానాయక్, వీవోఏ మానస, డైరీ పార్లర్ నిర్వాహకురాలు కులేరి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయి రహిత సమాజానికి కృషి



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 24, ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
డ్రగ్స్,గంజాయి రహిత సమాజానికి అందరం కలిసి కృషి చేద్దామని అడిషనల్ ఎస్పీ చంద్రయ్య పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మిని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని శనివారం ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నమని వివరించారు. గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, వీటికి అలవాటు పడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతోపాటు కళాశాలలు, పాఠశాల లలో అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలహా కోసం లైన్ డిపార్ట్మెంట్స్ ఒకటిగా కలిసి పనిచేయాలని తెలిపారు..ప్రతి స్కూల్ కాలేజీలలో మత్తు పదార్థాల నిర్ములన కు కమిటీలను కొనసాగిస్తూ, విద్యార్థులు కు అన్ని రకాల మాదక ద్రావ్యల దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు , జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు వాలంటీర్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేయాలని కలెక్టర సూచించారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల మండల జిల్లా స్థాయిలో విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేకతపైహా వ్యాసరచన,డిబేట్, పోటీలు నిర్వహించాలని తెలిపారు.

## ప్రతి సలహా, సూచన రాష్ట ప్రభుత్వానికి నివేదిస్తాం




**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 24, ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024హా ముసాయిదాపై చర్చ వేదికలో ప్రతి ఒక్కరూ ఇచ్చిన సలహాలు, సూచనలు రాష్ట్రహా ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024హా ముసాయిదాపై చర్చవేదికను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శనివారం నిర్వహించగా, కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్ హాజరయ్యారు. ఈ చర్చకు జిల్లాలోని రైతులు, రైతు సంఘం నాయకులు, రెవెన్యూ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. అందరి సలహాలు, సూచనల పై ఒక నివేదిక తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. అనంతరం సిరిసిల్ల ఆర్డీవో నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024హా ముసాయిదాలోని ప్రతి అంశాన్ని అందరికీ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు నిపుణులతో కమిటీ వేసిందని,హొదాదాపు 18 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, ఆరు నెల్లోనే ఈ ముసాయిదాను తయారు చేసిందని తెలిపారు. భూ సమస్యలు రాకూడదనే ఉద్దేశ్యంతో చట్టం చేయనుందని పేర్కొన్నారు. దీనిపై ఇప్పటికే ఆన్లైన్లో సలహాలు, సూచనలు స్వీకరించిదని గుర్తు చేశారు. చట్టం అందరికీ ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఇప్పుడు నేరుగా స్వీకరించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.

# విద్యార్థుల విద్యా, వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**జహీరాబాద్, ఆగష్టు 24 (మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** వసతి గృహాల్లో ఉన్న విద్యార్థుల చదువు, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వసతి గృహ సంక్షేమ అధికారులను ఎమ్మెల్యే కె మాణిక్ రావు ఆదేశించారు. శనివారం జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో స్థానిక నియోజకవర్గ వసతి గృహాల సలహా సంఘ సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాణిక్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందుతున్న సేవలను, అవసరాలను చర్చించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న విద్యార్థుల సంఖ్యను పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. వసతి గృహాల యందు ఏమైనా సమస్యలు ఉంటే లిఖిత పూర్వకంగా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో నారాయణఖేడ్ సహాయ సంక్షేమ అధికారి ఎన్ శ్రీనివాస్, జహీరాబాద్ డివిజన్ ఏబిసిడబ్ల్యూవో భాగ్యలక్ష్మి, ఎమ్మార్వోలు ఎంపీడీఓ లు, వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## వేములవాడలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం..




**వేములవాడ ఆగస్టు 24 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ టౌన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఐ సి డి ఎస్ మరియు మహిళా సాధికారత సిబ్బందితో కలిసి పి ఓ సి ఎస్ ఓ చట్టం, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ మరియు బాల్య వివాహాలు మొదలైన వాటి గురించి వేములవాడ పట్టణంలోని జ్యోతి బాపూలే పాఠశాల / జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, డబల్యూ ఏ ఎస్ ఐ సోనా మరియు కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత..

**-సంఘ సభ్యులకు అవగాహన.**
**-కమిషనర్ మహమ్మద్ అయాజ్.**



**జమ్మికుంట, ఆగస్టు 24( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని స్వయం సహాయక సంఘాల ( ఎస్ హెచ్ జి) సభ్యులకు పరిసరాల పరిశుభ్రతపై మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ కార్యాలయంలో అవగహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి మహిళా ముందడుగు వేసి పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుతూ, వర్షాల వల్ల నీరు నిల్వ ఉన్న చోట ప్రతి మంగళ ,శుక్ర వారాలలో డ్రై డే నిర్వహించి, మీ ఇంటితో పాటు మీ చుట్టూ పక్కల ఇండ్లలో కూడా డ్రై డే చేయు విధంగా అవగాహన కల్పిచాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలన్నారు. వార్డులలో వచ్చే చెత్త బండికి తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు బ్యాంకు ద్వారా అందించే రుణాలతో ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగించాలని కమీషనర్ అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, సిఎల్ఆర్పీ జ్యోతి, ఆర్పీలు ఆర్షియా, షాహీనలతో పటు పలు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం ఏవో ప్రభాకర్ రెడ్డి..

**-డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య...**




**లక్షెట్టిపేట, ఆగష్టు 24( మనవార్త రిపోర్టర్ మధు చారి)** లక్షెట్టిపేట మండల వ్యవసాయ అధికారి గా ప్రభాకర్ రెడ్డి రైతులకు 11 సంవత్సరాలు చేసిన సేవలు అభినందనీయం అని డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య అన్నారు.శనివారం స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడుకోలు నూతన ఏవో శ్రీకాంత్ కి స్వాగత సమావేశం నిర్వహించి సాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ...ఏవో ప్రభాకర్ రెడ్డి 11 సంవత్సరాలు రైతులకు చేసిన సేవలు మండల రైతాంగం మర్చిపోలేనిదని అన్నారు.రైతులకు వచ్చే ప్రతి సమస్యను క్షుణ్ణంగా రైతులకు వివరిస్తూ లోటుపాట్లను ఎప్పటికప్పుడు తెలుపుతూ మండల రైతులందరికీ తలలో నాలికలా ఉండేవారన్నారు. మండల నూతన ఏవో గా శ్రీకాంత్ కూడా మండల రైతంగానికి ఉత్తమ సేవలందించాలని రైతులందరూ కోరుకుంటున్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవోలు దండేపల్లి రంజిత్,హాజీపూర్ టి మహేందర్,మంచిర్యాల డి కృష్ణ,జైపూర్ లాస్సర్, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఆరిఫ్,పిఎసిఎస్ డైరెక్టర్ కాసు సురేష్, లక్షెట్టిపేట ఫర్టిలైజర్ అసోసియేషన్,ఓనర్స్ రమేష్,ప్రభాకర్,ప్రశాంత్, ప్రభాకర్,శ్రీధర్,బాపు, మురళి,వీరనారాయణ, వేణుగోపాల్, సత్యనారాయణ,శ్రీను,సంపత్,నరేష్,సీఈఓ విష్ణు, గ్రోమర్ రాకేష్, వివిధ మండల ఫర్టిలైజర్ ఓనర్స్, మీసా శ్రీనివాస్, చంద్రమౌళి,అత్తె సుధాకర్,శ్రీనివాస్, చంద్రశేఖర్,రంజిత్, సత్యనారాయణ,రాజయ్య బత్తుల సాయి,కిషన్, కాంతయ్య,భూషణ్,వివిధ ఫర్టిలైజర్స్ యజమానులు,అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్స్ సభ్యులు,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నీలిమేల రాజు, పాయల శంకర్,వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా గిఫ్ట్ స్కీమ్ డ్రా-బహుమతుల అందజేత




**వేములవాడ ఆగస్టు 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోనీ తిప్పపూర్ బస్టాండ్ లో ప్రతి 15 రోజులకు ఓసారి డీలక్స్ బస్సులలో ప్రయాణం చేసే మహిళాలు డీలక్స్ బస్సులో ప్రయాణం చేసిన టికెట్ను గిఫ్ట్ బాక్స్ లో వేస్తే 15 రోజులకు ఒకసారి గిఫ్ట్ స్కీం తీయబడుతుంది. విశాల షాపింగ్ మాల్ వారి సౌజన్యంతో శనివారం వేములవాడ బస్టాండ్ లో డిపో మేనేజర్ బి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి శ్యామల సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ గిఫ్ట్ తీసి ముగ్గురికి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి టి సుచరిత వేములవాడ, రెండవ బహుమతి భాగ్యమ్మ, మూడవ బహుమతి కే.లత వేములవాడలకు అందించారు. ఈ కార్యక్రమంలో మల్లేశం పిఆర్వో యాదవ్ సురేష్, శ్రీనివాస్, ప్రయాణికులు ఉన్నారు.

# వేములవాడలో మెగాజాబ్ మేళా- ప్రైవేటు కొలువుల జాతర



**సిరిసిల్ల, ఆగస్టు 24,( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేస్తూ కొలువుల ప్రక్రియ కొనసాగిస్తున్న రాష్ట్ర సర్కార్ యువతకు వివిధ ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగావకాశాలు అందించే కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టనున్నది. డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ రాజన్న సిరిసిల్ల ఆద్వర్యంలో 50 కంపెనీలతోహా జాబ్ మేళాహా నిర్వహించనున్నది. ఉదయం 10 గంటలకు మొదలు.ప్రైవేటు కంపెనీల్లో యువతకు కొలువులు ఇప్పించేందుకు డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ జాబ్ మేళాలు చేపడుతున్నది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచనల మేరకు రాజన్న సిరిసిల్ల ఉపాధి కల్పనా శాఖ ఆద్వర్యంలో ఆదివారం వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్ లో ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నారు.50 కంపెనీలు.. 5000 ఉద్యోగాలు..!ఈ జాబ్ మేళాలో 50 కంపెనీలు.. 5000 ఉద్యోగాలు ఆయా సంస్థలు ఆఫర్ చేస్తున్నాయి. ప్రముఖ ఇన్ఫోసిస్, విప్రోలాంటి సాఫ్ట్వేర్ కంపెనీల అనుబంధ సంస్థలు, హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఫార్మా కంపెనీ, కన్స్ట్రక్షన్, రియల్ ఎస్టేట్, సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్, మార్కెటింగ్, ఆటో మొబైల్స్, సేల్స్, మేనేజ్ మెంట్, సెక్యూరిటీ, ఎంఎన్ సీ లకు చెందిన దాదాపు 50 కంపెనీలు, కరీంనగర్, సిరిసిల్ల ఇతర ప్రాంతాలకు చెందిన పాల్గొంటున్నాయి. ఇందులో అపోలో ఫార్మసీ, శుభ గృహ, అనుభ సాఫ్ట్, వరుణ్ మోటార్స్, రానే బ్రేక్ లైనర్స్ మ్యానుఫ్యాక్చర్ కంపెనీ, ఐటీసి ఫుడ్స్ తదితర సంస్థలు మేళాకు హాజరు కానున్నాయి. ఇవీ అర్హతలు.పదో తరగతి నుంచి పీజీ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసిన అభ్యర్థులు మేళాలో పాల్గొనవచ్చు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి భవిష్యత్తు ఉండడమే కాకుండా ఉన్నత స్థానాలకు ఎదిగే ఛాన్స్ ఉంటుంది. అర్హత.. చదువు, అనుభవం బట్టి అభ్యర్థులకు నెలకు రూపాయలు 12 వేలహా నుండి 40 వేల రూపాయల వరకు వేతనం ఉంటుందని పలు సంస్థల బాధ్యులు తెలిపారు. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ లు 99633 57250, 98853 46768.యువత సద్వినియోగం చేసుకోవాలి

# రైతులకు,గీత కార్మికులకు ఇబ్బందులు...

**-పట్టింపు లేని అధికారులు.**
**-సత్వరమే చర్యలు చేపట్టాలి.**



**జమ్మికుంట, ఆగస్టు 24(మన వార్త ప్రతినిధి):**
ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రమాదం అంచునుండి రైతులు, గీత కార్మికులకు ప్రయాణం చేస్తున్న సంఘటన జమ్మికుంటలో చోటుచేసుకుంది .జమ్మికుంట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల సమీపంలో వున్న మడిపెల్లి తాటి వనం లోనికి వెళ్లే దారిలో కెనాల్ పై (కల్వర్టు) నిర్మించిన వంతెన కు రక్షణ గోడలు ఒక వైపు పూర్తిగా ధ్వంసమైంది.అటువైపు వున్న వ్యవసాయ భూములకు పొలం పనులకు వెళ్లాల్లె రైతులు,సమీపంలోని తాటి వనానికి వెళ్ళే గీత కార్మికులకు భయాందోళనకు గురవుతూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రమాదం అంచునుండి ప్రయాణం చేస్తున్నారు.ఏమాటు ఆదమరచిన అంతే సంగతులు,అదుపు తప్పితే కెనాల్ లో పడాల్సిందే గత కొన్ని నెలలుగా ఈ దుస్థితి నెలకొంది. ప్రమాదకరంగా తయారైనా అధికారులకు కనబడకపోవడం శోచనీయం.ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా అని ప్రజలు,రైతులు,గీత కార్మికులకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రమాదం సంభవిస్తే దానికి బాధితులు ఎవరు,రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలకు దిక్కెవరు అని ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు ,నాయకులు స్పందించి కెనాల్ ( కల్వర్టు)కు రక్షణ కోడలు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలని రైతులు,గీత కార్మికులు వేడుకుంటున్నారు.

# లక్షెట్టిపేట శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..



**లక్షెట్టిపేట, ఆగష్టు 24(మన వార్త రిపోర్టర్ మధు చారి)**
నేటి విద్యార్థులు చిన్నతనం నుండే సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకోవాలని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ అశ్విని పేర్కొన్నారు. శనివారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా పాఠశాల విద్యార్థులచే శ్రీకృష్ణుడు, గోపికమ్మల వేశాధారణ ధరించారు. అనంతరం ఉట్టి వేడుకల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడే తత్వం, క్రమశిక్షణ, మంచి ఆలోచన ద్వారానే జీవితంలో ఉన్నత స్థానానికి ఎదుగుతారని తెలిపారు. అనంతరం పిల్లలకు శ్రీకృష్ణాష్టమి ప్రత్యేకత గురించి వివరించారు. ఈ ఉత్సవంలో పాఠశాల డీన్ శ్రీనివాస్, ప్రైమరీ ఇంఛార్జి శైలజ, ప్రీ ప్రైమరీ ఇంఛార్జి శిరీష, పీఈటి కిషన్, పాఠశాలల ఛైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎమ్ రాజు, కో ఆర్డినేటర్ నాగరాజు, జోనల్ పీఈటి రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న వ్యవసాయ అధికారికి సన్మానం..



**జమ్మికుంట, ఆగస్టు 24( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మణ్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా జమ్మికుంట సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వృత్తిరీత్యా బదిలీ సహజమని అన్నారు.జమ్మికుంట ప్రాంత రైతులకు లక్ష్మణ్ అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవీందర్, మరియు డైరెక్టర్లు ,పలువురు రైతులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు వనభోజనం స్థల పరిశీలన..



**జమ్మికుంట, ఆగస్టు 24( మన వార్త ప్రతినిధి):**
సెప్టెంబర్ ఒకటి న జరగబోయే మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం మరియు వనభోజనాల కార్యక్రమానికి జమ్మికుంట లోని దుబ్బమల్లన దేవాలయం వద్ద నిర్ణయించిన సభ స్థలాన్ని మున్నూరు కాపు పెద్దలు శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమములో పొనగంటి మల్లయ్య, పొనగంటి సంపత్, ఆకుల రాజేందర్, పొనగంటి రాము, సాయిని రవి, ఏబూసి శ్రీనివాస్, రాజారం, పొనగంటి రవికుమార్ (పి జే ఆర్),ఎడ్ల రాజేందర్, ఉడుగుల మహేందర్, పొనగంటి కొమరయ్య, పొనగంటి రాజు, పొనగంటి ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ ల పక్షాన పోరాడాలి



**హసన్ పర్తి ఆగస్టు24(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**హన్మకొండ జిల్లా కేంద్రంలోని హరిత కాకతీయ హెూటల్లో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావును ఏఐటీయూసి జిల్లా ఆటో రిక్షా డ్రైవర్లు శనివారం కలిశారు.ఆటో డ్రైవర్ లకు నెలకు 6వేల చొప్పున ప్రభుత్వం ప్రకటించే విధంగా చూడాలని, అదే సమయంలో కార్మికుల పక్షాన అసెంబ్లీ సమావేశాల్లో ఆటో డ్రైవర్స్ పక్షాన ఈ సమస్యలు లేవనెత్తాలని కోరారు. ప్రతి ఆటోకు ఇన్సూరెన్స్ ప్రభుత్వం చెల్లించాలని,ఆటో డ్రైవర్లకు ఈఎస్ఐ కార్డ్స్ ఇస్తూ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, 50 సంవత్సరాల వయస్సు దాటిన డ్రైవర్ లకు పెన్షన్ ఇవ్వాలని,డ్రైవర్ కు 250 గజాల ఇంటి స్థలం ఇప్పించాలని,ఎస్సీ,బీసీ,మైనార్టీ వర్గాలకు సంబంధించి ప్రభుత్వ కార్పొరేషన్ల ద్వారా ఆటోలు ఇప్పించాలని డ్రైవర్ లు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్,పున్నం నవీన్, దాసరపు రాజమౌళి, గోపరాజు కుమారస్వామి,బాడిశ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## జానపద ఉద్యమ కళాకారులను ప్రభుత్వమే ఆదుకోవాలి




**హనుమకొండ ఆగస్టు24(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** తెలంగాణ ప్రజానాట్యమండలి అనుమకొండ జిల్లాముఖ్య కార్యకర్తల సమావేశంలోమాట్లాడుతూ జానపద వృత్తి కళాకారులకు ప్రభుత్వం వెంటనే ఆరోగ్య , గుర్తింపు కార్డులు ఇవ్వాలని అదేవిధంగా కళలను ప్రోత్సహించే దిశగాజానపద కళారూపాలతో అవార్డులు ప్రకటించాలని, ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని అంతరించిపోతున్నజానపద కళల్ని, సాహిత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని అన్నారు.జానపద పౌరాణిక యక్షగానం ఒగ్గు కథ కోలాటం ఒగ్గుడోలు చిరుతల భజన గుసాడి మధుర ఆదివాసి గిరిజన సంస్కృతులను కాపాడుకోవాలని పాచ్యతిగా పోకడలలో మన సంస్కృతిని బ్రతికించుకోవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కేతరాజు ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు కన్నము లక్ష్మీనారాయణ, ఆరెల్లి రవి, అనుమకొండ జిల్లా కార్యదర్శి కొట్టెపాక రవి, అధ్యక్షులు గడ్డం, రాజనర్సు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర కృష్ణ, బత్తుల సుప్రియ, అముడాల సుమలత, రెంటాల శ్యాం,పల్లె రామ, బెరపాక అనిత ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ స్కూల్ లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు




**జమ్మికుంట, ఆగస్టు 24( మన వార్త ప్రతినిధి):** శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు జమ్మికుంట పట్టణంలోని కాకతీయ స్కూల్ లో ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు, గోపిక, రాధల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. రాధాకృష్ణుల జీవిత చరిత్రను కాకతీయ విద్యాసంస్థలు చైర్మెన్ సుధాకర్ విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. వెన్నకుండలతో బాలబాలికల హడావుడి ముచ్చటగొలిపింది. పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థలు చైర్మెన్ సుధాకర్ తోపాటు,అధ్యాపక బృందం,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తక్షణమే వరంగల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి



**హన్మకొండ ఆగస్టు 24(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**వరంగల్ పట్టణాన్ని మరో నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం రోజున డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం లోని తన కార్యాలయ సమావేశ మందిరంలో కుడా (కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) అధికారులు, పలు శాఖల అధికారులతో వరంగల్ నగర అభివృద్ధి పై సమీక్షంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి పరచడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు పలు మార్లు సమావేశాలు నిర్వహించడం జరిగి సూచనలు అందించామాని తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణాన్ని అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతి పాదించాలని సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని అన్నారు. ఇప్పటికే కన్సల్టెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు అందించారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్,కూడా చైర్మన్ ఇ నుగుల వెంకట్రాంరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజాభిప్రాయ

# సందర్భంగా ఆర్ఓఆర్



**మహబూబ్ నగర్.ఆగస్టు 24 ( మన వార్తా ప్రతినిధి** )లిగతంలో జరిగిన రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన తర్వాత చాలా గ్రామాల్లో సొంత పట్టా సర్వే నంబర్లు 'మా' సర్వే నంబర్లుగా మారాయి. దీంతో పాత పట్టాదారు పాసుపుస్తకాలు నమోదై ఉండి దశాబ్దాలుగా అనుభవిస్తూ వస్తున్న సర్వే నంబర్లు, భూములు నమోదు కాలేదు. 'మా' నెంబర్లు అంటూ వాటిని కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల్లో నమోదు చేయలేదు. 2020లో తీసుకొచ్చిన చట్టం కారణంగా పూర్వం నుండి అనుభవిస్తూ వస్తున్న సొంత పట్టా భూములపై హక్కులు కోల్పోయారు. 2020లో తీసుకొచ్చిన చట్టంలో తప్పిదాలను సరిదిద్దుతూ ఆర్ ఓ ఆర్-2024 చట్టాన్ని సమర్థవంతంగా తీసుకురావాలని కోరుతున్నాను. రెవెన్యూ శాఖ వారు గతంలో పేదలకు అసైన్మెంట్ పట్టాలు ఇచ్చారు. ఈ పట్టాలు తీసుకొని సాగు చేసుకోవడానికి వెళ్లగా అటవీ శాఖ వారు ఈ భూములు మావి అంటూ వారిని భూమిలోకి రానివ్వడం లేదు. ఫారెస్ట్ మరియు రెవెన్యూ శాఖలకు చెందిన భూములకు హద్దుల వివాదం కారణంగా ఇలాంటి పరిస్థితులు మా ప్రాంతంలో అనగా మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలంలోని చాలా గ్రామాల్లో సమస్య తీవ్రంగా ఉంది. ఈ కారణంగా గత ప్రభుత్వంలో అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ పోడు భూములకు సైతం పట్టాలు ఇవ్వకుండా దరఖాస్తులను తిరస్కరించారు. ఈ సమస్యను పరిష్కరించే వెసులుబాటు కూడా ఈ చట్టంలో తీసుకురావాలని కోరుతున్నాను.లిసొంత పట్టా భూములు మా సర్వే నంబర్లు గా మారడంతో హక్కులు కోల్పోయి.రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖల భూముల హద్దుల వివాదం కారణంగా పోడు పట్టాలు రాక ఇబ్బందులు పడుతున్నారు.

## బదిలీపై వెళ్లిన కార్యదర్శి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి



**-యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి: మోరె గణేష్**

**శంకరపట్నం,ఆగస్టు 24(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామ కార్యదర్శిగా గతంలో పనిచేసి బదిలీపై వెళ్లిన గ్రామపంచాయతీ కార్యదర్శి చింతల మమత పై విచారణ జరిపించాలని యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి మోరె గణేష్ శంకరపట్నం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీవో కాసగోని ప్రభాకర్ కు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా మొలంగూర్ గ్రామపంచాయతీ నుండి బదిలీపై వెళ్లి రోజులు గడుస్తున్నా ఇంతవరకు కొత్త కార్యదర్శికి చార్జ్ ఇవ్వకపోవడం పట్ల పలు అనుమానాలు రేకిత్తిస్తున్నాయన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్ చార్జ్ తీసుకోకపోవడంతో పలు అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు.14 ఫైనాన్స్ 15 ఫైనాన్స్, జనరల్ ఫండ్ ఎఫ్,ఎఫ్,సి మరియు ఎస్,ఎఫ్,సి నిధులు అన్నింటికీ సంబంధించి జమ, కర్చు,మిగులు నిధులకు సంబంధించి ఏప్రిల్ 4వ తేదీ నుండి ఫిర్యాదు చేసిన తేదీ వరకు గ్రామపంచాయతీ రికార్డులను భౌతికంగా తనిఖీ చేసి ఉన్నతాధికారులచే సమగ్ర విచారణ జరిపించి కార్యదర్శి మమతపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**-వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలి**

**-సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్**

**హనుమకొండఆగస్టు24(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** మున్సిపల్ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి సమస్య ను పరిష్కరించడం కోసం ఈ రోజు హన్మకొండ లో ని హరిత కాకతీయ హెూటల్ లో సిపిఐ రాష్ట్ర నిర్మాణ సమావేశ ల సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ కి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికుల యెక్క డిమాండ్ తో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి నారాయణ స్పందిస్తూ మున్సిపల్ పారిశుధ్య, ఔట్ సోర్సింగ్ కార్మికులు శ్రమ దోపిడీ కి గురవుతున్నారు అని వీరికి కనీస వేతనం 26వేల రూపాయల అమలు చేయాలనీ ఇట్టి వేతనం నేరుగా రాష్ట్ర ప్రభుత్వం వీరి ఖాతా ల్లో జమ చేయాలనీ, ప్రమాద భీమా 5 లక్షలు, మరణ మట్టి ఖర్చులు 30 వేల రూపాయలు, మరణించిన లేదా ఉద్యోగ విరమణ పొందిన వారి కుటుంబానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా 30 రోజుల్లో పని కల్పించాలని, ప్రభుత్వం పి ఆర్ సి ఇచ్చేంత వరకు ఐ ఆర్ 3,500 చెల్లించాల ని రాష్ట్ర ప్రభుత్వం వీరి న్యాయ మైన డిమాండ్ లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసు రత్నం, టీ,ఎమ్ ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు బొట్ల బిక్షపతి మాదిగ, ఎ ఐ టి యూ సి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి వరంగల్ మున్సిపల్ జేఏసీ వ్యవస్థపాక కార్యానిర్వహక అధ్యక్షులు ఏ ధర్మరాజు, ఐ న్ టీ యూ సి జిల్లా అధ్యక్షులు పుల్ల రమేష్, జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజరపు భాస్కర్, మున్నంగి రఘు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క ఏలీయా వై మూర్తి రాజు, డి దామోదర్, కృష్ణ స్వామి, సురేందర్, మిట్టపల్లి సతీష్.

## కేరళ మోడల్ స్కూల్ లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




**వేములవాడ ఆగస్టు 24 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలోని సాయి నగర్ ఉప్పగడ్డ వీధిలోగల కేరళ మోడల్ స్కూల్ లో కృష్ణాష్టమి పురస్కరించుకొని శనివారం రోజున ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు పలువురు విద్యార్థులు శ్రీకృష్ణ గోపిక వేషధారణలతో ఉట్టి కొడుతూ, పిల్లనగ్రోవి ఊదుతూ విద్యార్థులు సందడి చేశారు. తమ పిల్లలను వేషధారణలను చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి, ప్రతి సంవత్సరం నిర్వహించే మాదిరిగానే పాఠశాల కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు సతీ మనోజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అందరికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందంతో పాటు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 1056 ప్రభుత్వ భూమి కబ్జా...



**-బహుళ అంతస్తుల భవనానికి, కంటైనర్ పెట్టిన కబ్జాదారులకు నోటీసులు..**

**-ప్రహరీ గోడలు కూల్చివేత...**

**-యధావిధిగా కొనసాగుతున్న నిర్మాణాలు ...**

**అమీన్పూర్ ఆగస్టు 24 ( మన వార్త ప్రతినిధి) :** 1056 ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన కొన్ని ప్రహరీ గోడలను రెవెన్యూ అధికారులు శుక్రవారం నాడు తొలిగించారు ఓ బహుళ అంతస్తుల భవనానికి షెడ్డులకు, కంటైనరు పెట్టి కబ్జాకు పాల్పడిన వారికి అధికారులు నోటీసులు అందజేశారు. 1056 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని వెల్లువెత్తిన ఫిర్యాదుల మేరకు సర్వే నిర్వహించి ఆక్రమణలు వాస్తవమేనని నిర్ధారించుకున్న తరువాత రెవెన్యూ అధికారులు ఈ చర్యలు చేపట్టారు,నోటీసులు ఇస్తున్న సమయంలో నిర్మాణ పనులు ఆపకపోగా నోటీసులు ఇచ్చిన అనంతరం బహుళ అంతస్తుల భవన నిర్మాణ పనులు శరవేగమయ్యాయి, ప్రభుత్వ భూముల్లోనే నిర్మాణాలు ఉన్నాయని రెవెన్యూ అధికారులు నిర్ధారించి నోటీసులు ఇచ్చినా అవి మాకేం పట్టవంటూ బహుళ అంతస్తుల నిర్మాణదారుడు యధావిధిగా తన నిర్మాణాన్నికొనసాగిస్తున్నాడు,నోటీసులు ఇస్తున్న సమయంలో ఇచ్చిన తర్వాత నిర్మాణాలు యధావిధిగా కొనసాగుతున్నప్పటికీ పనులకు ఆటంకం కలగకుండా రెవెన్యూ అధికారులు ఏదో మొక్కుబడిగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్న వైనం పలు అనుమానాలకు తావిస్తుందని పలువురు వాళ్ళ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

